# మగ్దూం బాబా గందోత్సవ కార్యక్రమం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి పట్టణంలోని ఈదులగుంట నందు, మగ్గం బాబా అలీషా దర్గా ప్రాంగణంలో మంగళవారం గందోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు మైనార్టీ నాయకులందరూ గందోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు మసీదు, దర్గా సంబంధిత సమస్యలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి సమస్యలను చేరవేసి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షఫీ, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు, %చీ=×% టిడిపి సెల్‌కు చెందిన జహీర్ అహ్మద్, మీర్జావలి, మధుసూదన్ రావు, నయీమ్, నాగూర్ భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో పఠాన్ అస్మత్ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :



రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి పట్టణంలోని మైనారిటీ సోదరుడు పఠాన్ అస్మత్ గారి జన్మదినాన్ని ఈరోజు మైనారిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని పఠాన్ అస్మత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు కలిసి కేక్ కట్ చేసి, అస్మత్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మైనారిటీ సంఘాలకు చెందిన పలువురు కార్యకర్తలు హాజరై జన్మదిన వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# శ్రీకాళహస్తిలో స్వర్ణముఖి నదీహారతులకు అన్ని ఏర్పాట్లు పూర్తి

శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :
రిపోర్టర్ : రంజిత్



ఉత్తరవాహినిగా ప్రసిద్ధి చెందిన స్వర్ణముఖి నదికి హారతులు సమర్పించే వార్షిక కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు అన్నీ సిద్ధం చేశారు. బుధవారం సాయంత్రం 7 గంటలకు శాస్త్రోక్తంగా నదీహారతుల కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారి బాపిరెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే బహుళ అమావాస్య సందర్భంగా స్వర్ణముఖి నదికి హారతులు సమర్పించడం స్థానికంగా సాంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవనున్నట్లు అధికారులు తెలిపారు

# శెభాష్ గున్నయ్య

శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారిశుద్ధ్య విభాగం కార్మికుడిగా పనిచేస్తున్న గున్నయ్య మానవత్వాన్ని చాటుకున్నారు. దేవస్థానంకు చెందిన అతిథి గృహంలో భక్తుడు మరిచిపోయి వెళ్ళిన బంగారాన్ని తిరిగి అప్పగించి తన నిజాయితీని, మానవత్వాన్ని ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే. నెల్లూరుకు చెందిన శ్రీనివాసులు కుటుంబం ఈనెల 17న జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహంలో బస చేసింది. మంగళవారం దర్శనం పూర్తి కావడంతో హడావిడిగా స్వగ్రామం బయలుదేరి వెళ్లిపోయింది. ఆ సమయంలో గది శుభ్రపరిచేందుకు వెళ్లిన గున్నయ్యకు మంచం కింద పడిన రెండు బంగారు ఉంగరాలను గుర్తించారు. వాటిని అధికారులకు అప్పజెప్పడంతో తిరిగి శ్రీనివాసులు కుటుంబానికి అప్పగించారు. రెండు ఉంగరాల విలువ 1.60 లక్షలు ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఆలయ ప్రతిష్టను పెంచేలా నిజాయితీని చాటుకున్న పారిశుద్ధ్య విభాగం కార్మికుడు గున్నయను ఆలయ ఉద్యోగులు మెచ్చుకున్నారు.

# టీడీపీ జోనల్ ఇన్‌చార్జ్‌తో గాలి మురళి నాయుడు ముఖ్య భేటీ



శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నేత గాలి మురళి నాయుడు తిరుపతి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జోనల్ ఏరియా కోఆర్డినేటర్ దీపక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలు వివరించారు.

ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ తమ కుటుంబం గత 21 సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తూ, వైస్ ఎంపీపీగా, గ్రామ అధ్యక్షులుగా, అలాగే కుటుంబానికి చెందిన జెడ్పీటీసి అనసూయమ్మ, ఎంపీపీ కోవిపోలమ్మ వంటి నాయకుల ద్వారా మండలంలో పటిష్టమైన నాయకత్వాన్ని నిలబెట్టామని తెలిపాడు. దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో నాలుగు దఫాలుగా మండలంలో తెలుగు దేశం పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీలను గెలిపించే అవకాశం తమ కుటుంబం సాధించిందని గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సమయంలో తప్ప మిగతా అన్ని ఎన్నికల్లో టీడీపీ విజయాలు సాధించిందని దీపక్ రెడ్డికి వివరించిన గాలి మురళి నాయుడు, అనంతరం ఆయన కోరిన బయోడేటాను సమర్పిస్తూ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దీపక్ రెడ్డి, పార్టీకి చేసిన సేవలకు తగిన గౌరవం, న్యాయం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు

# వాయులింగేశ్వరుడి సేవలో రష్యన్ భక్తులు



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్యన్ భక్తులు సందడి చేశారు. 40 మంది రష్యన్ భక్తుల బృందం మంగళవారం ఆలయానికి రాగా అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఏర్పాట్లపై రష్యన్ భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ధర్మకర్తగా విశాలి కోలా నియామకానికి దేవాంగ సంఘం ఘన సన్మానం



శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :
రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి విశాలి కోలా నియమితులైన నేపథ్యంలో స్థానికంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ సందర్భంగా భాస్కరపేటలోని శ్రీ చాముండేశ్వరి కళ్యాణ మండపంలో దేవాంగ సంఘం వారు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు జరిగిన ఈ కార్యక్రమంలో విశాలి కోలా పాల్గొని సంఘ ప్రతినిధులు అందించిన సన్మానాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో దేవాంగ సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

# అడ్డగోలుగా రాసిచ్చేశారు!

కడప: వైకాపా హయాంలో భూములు కాజేసేందుకు అక్రమార్కులు ఎంతకైనా తెగించారు. నకిలీ పత్రాలను అవలీలగా సృష్టించి ఆస్తులు భారీగా కొల్లగొట్టారు. కొందరు రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులతో కూడబలుక్కుని ఈ దందాలు సాగించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చినా బాధితులకు న్యాయం చేయలేదు. పోలీసు కేసులు నమోదైనా ఆ తర్వాత ఛార్జిషీట్ దాఖలు చేయలేదు.

# గ్రంధాలయంలో చిత్రలేఖన పోటీలు.

చోడవరం గాయత్రీ వార్తలు :



జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా చోడవరం శాఖ గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంధాలయ పాలిత ఇంచార్జి అధికారిణి ఎం.ఎస్.ఎల్.జోగేశ్వరి అధ్యక్షతన నిర్వహిస్తున్న 58వ వారోత్సవల్లో భాగంగా భారత జాతీయ ఉద్యమ కాలంలో ఆంధ్ర ప్రజలను విజ్ఞానవంతులను చేసి రాజకీయ పరిజ్ఞానాన్ని, జాతీయ భావాలను పెంపొందించే విధంగా చేయడంలో నాటి గ్రంథాలయ ఉద్యమం విశేషంగా సాయపడిందని వక్తలు తెలియజేశారు. ఆంధ్రలో జరిగిన ఈ ఉద్యమానికి గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, పాతూరి నాగభూషణం మొదలైన పెద్దలు విశేష కృషి చేశారని వారు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారిని స్మరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి.గూనూరు ప్రభాకర్, కందర్ప సత్యనారాయణ మూర్తి, శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్టు ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, గ్రంథాలయ పాఠకులు, పలు పాఠశాల విద్యార్దులు పాల్గొన్నారు.

# ఏసురత్నం మృతి తీరని లోటు

– తిరుపతి రెడ్డి




కొండపి గాయత్రీ వార్తలు :

దొడ్డి ఏసురంత్నం మృతి తీరనిలోటని రాష్ట్ర ఆర్కే వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి అన్నారు.బోగనంపాడు పంచాయితీ లోని పరుచూరివారిపాలెందొడ్డి ఏసురంత్నం అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలియగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేసారు. పార్టీకి వారు చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు.కొండేపి నియోజకవర్గం ప్రచార కార్యదర్శి పల్నాటి వెంకటేశ్వర్లు పోలక వెంకటరెడ్డి కుటుంబ సబ్యులు మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

# టిడిపిలో చేరిన వైసీపీ సర్పంచ్



కనిగిరి గాయత్రీ వార్తలు :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి, తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై పి సి పల్లి సర్పంచ్ తాళ్ళూరి మరియమ్మ మంగళవారంతెలుగుదేశం పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా: ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టిడిపి కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి ప్రజా సేవ, పారదర్శక పరిపాలన పట్ల నమ్మకం కలిగి తాళ్ళూరి మరియమ్మ టిడిపిలో చేరినట్టు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన తాళ్ళూరి మరియమ్మ స్వాగతం పలికి గ్రామ స్థాయిలో పనిచేసే ప్రజాప్రతినిధులు టిడిపి బలోపేతానికి ప్రధాన బలం అన్నారు.పి సి పల్లి అభివృద్ధిని అన్ని విధాల కలిసి అభివృద్ధి కి కృషి చేసుకుందమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నివాస స్థలాల హక్కు పత్రాల పంపిణీ

చీడికాడ గాయత్రీ వార్తలు :

నివాస గృహాలు, స్థలాల హక్కు పత్రాలను చీడికాడ ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం స్వామిత్వ గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు వారి నివాస గృహాలకు నివాస స్థలాలకు సంబంధించిన హక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ , పంచాయతీ కార్యదర్శి పి గోపి, గ్రామస్థాయి సర్వే బృందం, సచివాలయ సర్వే బృందం, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



